
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 347 | బుధవారం 5 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-







# హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం



కేంద్ర, రాష్ట్ర నిధులతో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ

గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఖరీదు రూ.50 కోట్లు

తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గం అభివృద్ధిపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**(అంకుశం ప్రతినిధి, నూజివీడు, నవంబరు 5):**

కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని ఎదురుమొండి దీవులవాసుల చిరకాల కల ఏటిమొగ, ఎదురుమొండి హై లెవల్ వంతెన నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కషి చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఈ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోపాటు సాస్కీ పథకం నుంచి నిధులు సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్ ల పునరుద్ధరణకు తక్షణం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు, నియోజకవర్గ అభివద్ధి తదితర అంశాలపై మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి గారు, శాసన సభ్యులు మండలి బుద్దప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం - మిగతా2లో

# కూటమి ప్రభుత్వంలో అనవసర అరెస్టులుండవు

కల్తీ మద్యం కేసు సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదం

వివేకానందరెడ్డి హత్య కేసు సీబీఐ విచారణకు ఎందుకు కోరరు

ఆధునిక పరికరాలు ఇచ్చి బీసీలను ఆదుకుంటాం

బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత




## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర లా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం



**(అంకుశం ప్రతినిధి, దార్వాడ్, నవంబర్ 5):**

కర్ణాటకలోని ధార్వాడ్ లోని వ్యవసాయ శాస్త్రాల విశ్వవిద్యాలయంలోని ఫార్మర్స్ నాలెడ్జ్ సెంటర్ లో బుధవారం జరిగిన 7వ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు కర్ణాటక రాష్ట్ర లా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కర్ణాటక గవర్నర్, కర్ణాటక రాష్ట్ర లా యూనివర్సిటీ ఛాన్సలర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదుగా అబ్దుల్ నజీర్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ సి. బసవరాజు నిర్వహించిన స్నాతకోత్సవంలో న్యాయ, న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాలు -శాసన శాఖ మంత్రి - మిగతా2లో


# మైనారిటీల వికాసానికి మౌలిక వసతులు

అభివృద్ధి పనుల కోసం రూ. రూ.203.69 కోట్లు

మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**(అంకుశం ప్రతినిధి, నూజివీడు, నవంబరు 5):**

రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస కార్యక్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ 2025%-%2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పాటు, తదితర వాటి పూర్తికి రూ. 203.69 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివద్ధి, సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్దంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025%-%2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడం తో విస్తత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.



# ఆంధ్ర అండర్ 23 జట్టు గెలుపు

ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం.. నియాన్ మరో సెంచరీ.. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ 341/9 డిక్లేర్డ్

పాండిచ్చేరి తొలి ఇన్నింగ్స్ 337 ఆలౌట్ రెండో ఇన్నింగ్స్ 214/6

సీకే నాయుడు అండర్ 23 అంతర్రాష్ట్ర క్రికెట్ మ్యాచ్







**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం నవంబర్ 05:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బీసీసీఐ కల్నల్ సికె నాయుడు ట్రోఫీ దేశీయ క్రికెట్ టోర్నమెంట్ అండర్-23 ఆంధ్ర పాండిచ్చేరి మధ్య జరిగిన మ్యాచ్ డ్రా గా ముగిసింది చివరిరోజు ఓవర్ నైట్ స్కోర్ 37/4 ఇన్నింగ్స్ ను ప్రారంభించిన పాండిచ్చేరి వికెట్ - మిగతా2లో

# హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవనిగడ్డ ప్రాంతంలో ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్యకు పరిష్కారం చూపుతానని చెప్పారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయిన అభివద్ధి పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంపైనా ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంత గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత వారం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సమయంలో నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్న విషయం నా దష్టికి వచ్చింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఒక్క కష్ణా జిల్లాలోనే 60 వేల మందికి పైగా సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. నమోదు చేసుకోని కౌలు రైతుల సంఖ్య కూడా ఉంటుంది. నష్టపోయిన ప్రతి కౌలు రైతుని గుర్తించి వారికి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంతంలో కాలువలను సముద్రానికి అనుసంధానిస్తూ నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పని చేయకపోవడం కారణంగా నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో సుమారు 5 వేల ఎకరాలు ముంపుకు గురవుతున్న విషయం మా దష్టికి వచ్చింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇవి పూర్తిగా పని చేయకుండాపోయాయి. గ్రీజ్ పెట్టడం వంటి కనీస నిర్వహణ పనులకు కూడా నోచుకోలేదు. ఫలితంగా అవుట్ ఫాల్ స్లూయిజ్ లు మొరాయించడం వల్ల సముద్రం పోటెత్తిన ప్రతిసారి ఉప్పు నీరు తమ పొలాలను ముంచెత్తుతుందని తమ సమస్యకు పరిష్కారం చూపమని దివిసీమ రైతులు కోరుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లను పునరుద్ధరించేందుకు రూ.50 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జాతీయ విపత్తుల నిర్వహణ నిధుల నుంచి వీటికి కేటాయింపులు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్య పరిష్కారానికి అవసరం అయితే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడుతా. నూతనంగా నిర్మించబోయే అవుట్ ఫాల్ స్లూయిజ్ లు దీర్ఘకాలం రైతులకు ఉపయోగపడే విధంగా డిజైన్లు పక్కాగా రూపొందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎదురుమొండి దీవుల్లో నివాసం ఉంటున్న 20 వేల మంది ప్రజల చిరకాల వాంఛ ఏటిమొగ %-% ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తాం. కష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఈ హైలెవల్ బ్రిడ్జ్ కోసం ఇప్పటికే రూ.109 కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయి. అలైన్మెంట్ లో మార్పుల కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిన విషయాన్ని స్థానిక శాసన సభ్యులు తెలియచేశారు. రూ.60 కోట్లు వరకూ నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు సాస్కీ పథకంతో నుంచీ తగిన నిధులు సమకూరుస్తాము. నిర్ణీత కాల వ్యవధిలో ఏటిమొగ %-% ఎదురుమొండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం. ఎదురుమొండి దీవుల పరిధిలో ఎదురుమొండి %-% గొల్లమంద మధ్య రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.13.88 కోట్లు కేటాయించాము. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ కష్ణతేజ, కష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్, జిల్లా అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కూటమి నేతలతో సఖ్యతగా ఉండాలి

**పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**నియోజకవర్గాల్లో ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించాలి**

**టెలీ కాన్ఫరెన్స్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ టీడీపీ నేతలకు ఆదేశం**



**అమరావతి :** నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించివుంటే మంత్రి లోకేష్ గారి ప్రజాదర్బార్ కు 4వేల మంది ఎందుకు వస్తారు అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి అని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేదీ లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షులు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్ ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయా లని సూచించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సష్టించేం దుకు వైసీపీ ప్రయత్నిస్తుంది.. అందరూ సఖ్యతతో పనిచేయా లి.. సంయమనం పాటించండి.. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండంతో పాటు వైసీపీ దుష్ప్రచారాలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయండని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు. మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

సేఫ్ జోన్ లో సీనియర్లు...

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ మోహన్ జోలికి పోలేదు ప్రభుత్వం. కానీ తన పాత తప్పులు ఎక్కడ బయట పడతాయో.. అని కొత్త తప్పులు చేశారు వల్లభనేని వంశీ మోహన్. ఏకంగా టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని బెదిరించారు. ఏరి కోరి కష్టాలను తెచ్చుకున్నారు. అలా ప్రభుత్వాన్ని కెలికి ఇబ్బందులు తెచ్చుకున్నారు. అంటే ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. ప్రభుత్వం జోలికి వారు వచ్చారన్నమాట.వైసీపీ హయాంలో సీనియర్ మంత్రులుగా ఉన్న చాలామంది ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నారు. ఎందుకంటే వారు రాజకీయాల్లో తమ కోసం తాము పని చేశారు. కానీ దూకుడు కలిగిన నేతల మనస్తత్వాన్ని గ్రహించారు జగన్. తన రాజకీయం కోసం వారిని పావులుగా వాడుకున్నారు. అయితే ఇప్పుడు వారే మూల్యం చెల్లించుకుంటున్నారు. తమపై వస్తున్న కొత్త కేసులతోనే తాము లోపల కు వెళ్లడం ఖాయమన్న వారు సైలెంట్ అవుతున్నారు. ఈ విషయంలో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు చాలా జాగ్రత్త పడ్డారు. అవసరమైన మాటలను మాత్రమే ఆడుతున్నారు. చర్యలకు దిగడం లేదు కూడా..

# జనవరిలో గగన్‌యాన్ పరీక్ష.. 2035 నాటికి స్పేస్ ల్యాబ్



**న్యూఢిల్లీ :** మానవరహిత గగన్‌యాన్ ప్రాజెక్టుకు చెందిన కీలక విషయాన్ని ఇస్రో చైర్మెన్ వీ నారాయణన్ వెల్లడించారు. గగన్‌యాన్ ప్రాజెక్టు సంబంధించిన పరీక్షను జనవరిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతరిక్షంలోకి మానవులను పంపాలని ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. అయితే స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రాకెట్‌లో ఆస్ట్రోనాట్లను అంతరిక్షం లోకి పంపాలని ఇస్రో భావిస్తున్నది. ఈ ప్రయోగాన్ని 2027లో చేపట్టాలన్న సంకల్పంతో ఉన్నట్లు ఇస్రో చీఫ్ నారాయణన్ తెలిపారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా అనేక పరీక్షలు జరుగుతున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. ఇప్పటికే ఆ మిషన్‌కు చెందిన సుమారు 8000 టెస్టులను నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సదస్సులో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. భూ కక్ష్యలోకి మానవులను పంపడానికి ముందు.. కనీసం మూడుసార్లు మానవరహిత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. భారతీయ అంతరిక్ష స్టేషన్‌కు చెందిన కీలక విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు. 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్‌కు చెందిన ఫస్ట్ మాడ్యూల్‌ను లాంచ్ చేయనున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. మొత్తం అయిదు మాడ్యూల్స్‌ను నింగిలోకి పంపనున్నారు. ఫైవ్ మాడ్యూల్ ఆర్బిటాల్ ల్యాబ్‌ను 2035లో ఆపరేషన్‌లోకి తీసుకున్నట్లు నారాయణన్ తెలిపారు. భారతీయ స్పేస్ స్టేషన్ కనీసం 52 టన్నుల బరువు ఉండనున్నది. ముగ్గురు లేదా నలుగురు వ్యోమగాములు ఉండే రీతిలో దీన్ని నిర్మిస్తున్నారు. స్వల్ప కాలం ఆరుగురు ఉండే రీతిలో స్పేస్ స్టేషన్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు.

## ఆంధ్ర అండర్ 23 జట్టు గెలుపు

-మొదటిపేజీ తరువాయి

నష్టపోకుండా నిలకడగా ఆడుతూ ఆట ముగిసే సమయానికి 214/6 పరుగులు చేయడంతో మ్యాచ్ ఫలితం లేకుండా పోయింది దీంతో మ్యాచ్ డ్రా గా ముగిసింది. పాండిచ్చేరి తొలి ఇన్నింగ్స్ లో 337 పరుగులు చేయగా ఆంధ్ర జట్టు తొలి ఇన్నింగ్స్ లో 341 పరుగులు చేయడంతో 4 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. పాండిచ్చేరి కెప్టెన్ నియాన్ (107) రెండో ఇన్నింగ్స్ లో సెంచరీ సాధించాడు. నియాన్ 214 బంతుల్లో 1 సిక్స్ 13 ఫోర్లతో 107 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఆకాష్ 74 బంతుల్లో 11 ఫోర్లతో 51 పరుగులు తీశాడు ఆంధ్ర బౌలర్లు కె.ఎస్.రాజు 4 వికెట్లు, ఆదిత్య రెడ్డి, సుమిత్ చెరో ఒక్కొక్క వికెట్ తీశారు. ఈ మ్యాచ్ లకు అంపైర్లుగా అభిజిత్, దేశముఖ్, వాసుకి, స్కోరర్ గా షణ్ముఖం, చైతన్య నిర్వహించారు. ఈ మ్యాచ్ ను డి.శివకుమార్ జనరల్ మేనేజర్ఏసీఏ, ఆదిత్య వర్మ ఆపరేషన్ మేనేజర్ ఏసీఏ, పి.శ్రీ నిరంజన్ లాజిస్టిక్స్ ఏసీఏ, భీమలింగా రెడ్డి సెక్రెటరీ ఏడిసిఏ, మురళి కృష్ణ జాయింట్ సెక్రటరీ ఏడిసిఏ, సాగర్ చౌదరి షబ్బీర్ ట్రెజరర్ ఎడిసిఏ పర్యవేక్షించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అండర్ 23 టీం హెడ్ కోచ్ కృష్ణారావు పాండిచ్చేరి టీంకు బహుమతులు అందజేశారు ఆంధ్ర జట్టుకు భీమ లింగారెడ్డిటోపీలు అందజేశారుముగింపు సమావేశంలో మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించడంలో అంకితభావంతో కృషి చేసిన గ్రౌండ్ స్టాఫ్, ఎడిసిఏ ఏసీఏ అధికారులను మ్యాచ్ రెఫ్రీ ప్రశంసించారు. ఇంటర్ స్టేట్ మ్యాచ్‌ను నిర్వహించడానికి చేసిన అద్భుతమైన ఏర్పాట్లను ప్రస్తావించారు చివరిలో అధికారులకు జ్ఞాపికలను అందజేసారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అండర్ 23 టీం హెడ్ కోచ్ కృష్ణారావు మాట్లాడుతూ అనంతపురం మైదానం లో అన్ని ఏర్పాట్లు చాలా బాగా చేశారని మ్యాచ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు జిల్లాఅసోసియేషన్ దగ్గరుండి మంచిగా చేసిందని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిష్యత్తులో జరగబోయే మ్యాచ్లో కూడా ఈ విధంగానే ఆంధ్ర జట్టు ఆడుతుందని ఆంధ్ర జట్టు ఆటగాళ్లు సమిష్టిగా రాణించారని ఈ మ్యాచ్ ఇంకా మంచిగా బౌలింగ్ చేసి ఉంటే గెలిచి ఉండేవారిమని అయినప్పటికీ ఆంధ్ర జట్టు అన్ని రంగాల్లో బాగా రాణించిందని కృష్ణారావు అన్నారు

## కూటమి ప్రభుత్వంలో అనవసర అరెస్టులుండవు

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, నవంబర్ 5):**

వైకాపా ప్రభుత్వ హయాంలో మాదిరి కూటమి ప్రభుత్వంలో అనవసరంగా ఎవరినీ అరెస్టు చేయరని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. కల్తీ మద్యం కేసులో అరెస్టైన జోగి రమేశ్ అరెస్టును వైకాపా నేతలు రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం కేసును సీబీఐకి అప్పగించాలని జోగి రమేశ్ కోరడం హాస్యాస్పదమన్నారు. బాబాయి గొడ్డలి పోటు కేసును సీబీఐకి అప్పగించాలని వైకాపా ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు.

బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్. సవిత హాజరయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేసేలా కషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పాలనలో పెద్ద పీట వేస్తుందని అందుకే వారికి అనేక కార్పొరేషన్స్ పదవులను అందివ్వడం జరిగిందన్నారు. కుల, చేతివత్తులు వారికి ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి కల్పన కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత రెండు రోజులుగా ఈ వర్క్ షాపులో 17 మంది చైర్మన్లు, డైరెక్టర్లతో సమావేశం కావడం జరిగిందని, వారి నుంచి అనేక విషయాలు తెలుసుకున్నామన్నారు. కార్పొరేషన్ చైర్మన్ల గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా ప్రాధాన్యతనిచ్చారన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టీ.రామారావు, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బీసీ కులాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ, అభివద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్న విషయాన్ని మరచిపోకూడదన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఉచితంగా కోచింగ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించటం జరిగిందన్నారు. ఏ వత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో ఒక నివేదిక రూపొందించటం జరిగిందని దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అందిస్తామన్నారు. అంతకుముందు 17 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఆదరణ 3.0 అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ఆయా బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖాధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర లా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

-మొదటిపేజీ తరువాయి

మరియు విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ హెచ్.కె. పాటిల్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు కర్ణాటక రాష్ట్ర సరిహద్దు మరియు నదుల రక్షణ కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ శివరాజ్ వి. పైల్ స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ప్రసంగంలో, తనకు ఇచ్చిన డాక్టర్ ఆఫ్ లా డిగ్రీ గౌరవానికి కర్ణాటక రాష్ట్ర లా విశ్వవిద్యాలయానికి కతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు సమిట్ కోసం పరుగులు

**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా.. ఆయన కష్టపడుతున్న తీరు అభినందనీయమే. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. ఆయన సతీమణి భువనేశ్వరికి అత్యుత్తమ అవార్డులు వచ్చాయి. ఆ అవార్డుల స్వీకరణకు గాను ఆయన సతీమణితో కలిసి లండన్ వెళ్లారు. అదే సమయాన్ని చంద్రబాబు సద్వినియోగం చేసుకుంటున్నారు. వచ్చే నెలలో విశాఖ వేదికగా జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్వాగతిస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు గత కొద్దిరోజులుగా చేస్తున్న పెట్టుబడుల ప్రయత్నాలపై ఏపీవ్యాప్తంగా సంతృప్తి కనిపిస్తోంది. ప్రస్తుతం లండన్ పర్యటన కూడా ప్రతిష్టాత్మకంగా మారింది.ఏపీలో కూటమ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. నాలుగో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. అది మొదలు ఆయన ఈ రాష్ట్రానికి ఏదో చేయాలన్న తలంపుతోనే ఉన్నారు. అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు పలుమార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు. దావోస్ లో పెట్టుబడుల సదస్సు మొదలు మొన్నటి సింగపూర్ పర్యటన వరకు ప్రతిదీ రాష్ట్రం కోసమే. అయితే లండన్ పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆహ్వానించాలని భావించారు. ఇంతలోనే ఆయన సతీమణి భువనేశ్వరికి ప్రతిష్టాత్మకంగా రెండు అవార్డులు లభించాయి. ఒకవైపు వ్యక్తిగత పర్యటన సాగిస్తూనే రాష్ట్రానికి పెట్టుబడుల అన్వేషణ కోసం చంద్రబాబు ప్రస్తుతం లండన్ లో బిజీగా ఉన్నారు. విశాఖలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు పెట్టుబడుల సదస్సు జరగనుంది. దాదాపు పదిలక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రకాల ఒప్పందాలు జరిగాయి. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అమెరికా వెలుపల, ఆసియా ఖండంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దానితోపాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం వచ్చాయి. అయితే పది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రచారం జరుగుతోంది.

# అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలోకార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక లక్ష కుంకుమార్చన పూజలు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 05:** అనపర్తి అయ్యప్ప స్వామి వారి ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తుల సందడి కోలహాలంగా సాగింది. తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ పురోహితులు, వేద పండితులు అత్తిలి శివ శర్మ ఆధ్వర్యంలో గణపతి హెూమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు రాందేవ్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి దుర్గమ్మ వారికి యువ వ్యాపారవేత్త తేతల నాగవెంట అనిల్ కుమార్ రెడ్డి మౌనిక దంపతులచే గణపతి పూజ చేయించి అనంతరం దుర్గమ్మ వారికి సామూహిక లక్ష కుంకుమార్చన పూజలు జరిపించారు ఈ పూజా కార్యక్రమంలో సుమారు 600 మంది ముత్తైదులు పాల్గొన్నారు. పూజలో పాల్గొన్నటువంటి భక్తులకు పసుపు



కుంకుమ అమ్మవారి ప్రతిమ మొదలగు పూజ సామాగ్రి అందించారు కుంకుమ పూజ అనంతరం అఖండ నది ప్రవాహమైన ఎర్రకాలువ వద్ద పార్థివ లింగాన్ని ప్రతిష్ట చేసి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు ఈ అభిషేకాలు అనంతరం దాతల సహకారాలతో భోజనాలు ఏర్పాటు



చేశారు ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ట్రస్టీ తేతలి త్రినాథ్ రెడ్డి, సూర్య శ్రీ రైస్ మిల్ అధినేత పోతంశెట్టి విశ్వనాథ రెడ్డి (ఈశ్వర్ రెడ్డి), పడాల వేణు, నల్లమిల్లి సూర్య భాస్కర్ రెడ్డి, తుమ్మ సత్తిబాబు, పడాల శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ధను శ్రీ లక్ష్మీ దుర్గ స్టాప్ తదితరులు పాల్గొన్నారు

# లోకేష్ పర్యటనకు భారీగా ఏర్పాటు చేయండి

- వేగంగా విద్యుత్ స్థంబాలు మార్చండి..
- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు





**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 5:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మంత్రి లోకేష్ పర్యటిస్తున్న విషయం తెలిసిందేమంత్రి నారా లోకేష్ పర్యటనలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు అధికారులు ఆదేశించారు. కనకదాస సర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్, గాంధీ చౌక్, టీ సర్కిల్, అంబెడ్కర్ విగ్రహం, రింగ్ రోడ్ వరకు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు.. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న భక్త కనకదాసు జయంతి, కళ్యాణదుర్గం పట్టణంలో ఏర్పాటు చేసిన కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పర్యటన కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆర్డీఓ, డీఎస్పీ, విద్యుత్ ఎస్ ఈ, మున్సిపల్ కమీషనర్ వివిధ శాఖల అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పరిశీలించారు.. పర్యటనకు రెండు రోజులే ఉన్నాయని విద్యుత్ అధికారులు నేడు స్థంబాల మార్పు, విద్యుత్ లైన్లు ఏర్పాటు పూర్తి చేయాలని, అలాగే రోడ్డు పక్కన ఉన్న మట్టి చదును చేసి ఎక్కడా కూడా గోతులు లేకుండా చూడాలని, పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కనకదాస సర్కిల్ నుంచి పట్టణంలోని ప్రధాన సర్కిళ్లలో బండ్లు, ఇతర వాహనాలు నిలబడకుండా చూడాలని ఏర్పాట్లన్ని పకడ్బందిగా చేయాలని ఎక్కడా కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు.. ముఖ్యంగా కనకదాస సర్కిల్లో పనులు వేగంగా చెపట్టాలని సభా వేదిక వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు..

## చంద్రబాబు సర్కార్ రైతులను గాలికొదిలేసింది- మాజీ ఎమ్మెల్యే సత్తి

- రైతు కంట కన్నీరు... రాష్ట్రానికి అరిష్టం
- రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా?



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 05:** పెదపూడి మండలం కైకవోలు గ్రామంలో తుఫాన్ ప్రభావిత పంట పొలాలను ఈరోజు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సర్కార్ పూర్తిగా రైతులను గాలికొదిలేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక రోజు చాపర్‌లో తిరిగి, మరుసటి రోజే లండన్‌కు వెళ్లిపోయారు. ఇది వారి పాలనా శైలి అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యనించారు. రైతు కన్నీరు కారుస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు" అని అన్నారు. ఉచిత పంటల బీమా పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయడం వల్లే నేటి రైతు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతుకు కష్టం వచ్చినా, నష్టం వచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రైతుల సమస్యలపై చంద్రబాబు స్పందించకపోతే, వారి తరఫున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు సిద్ధంగా ఉంది అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి, యువ నాయకుడు మనోజ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 05:** అనపర్తి కొత్తూరు తోటలో అనపర్తి మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "కార్తీక వన సమారాధన" కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమం లో అనపర్తి మండలం కూటమి కార్యకర్తలు, తెలుగు మహిళలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరముల కరపత్రాలు విడుదల చేసిన రోటరీ క్లబ్ అధ్యక్షుడు డి.నాగభూషణ.



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 5:** ఈనెల 9వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, వాటికి సంబంధించిన కరపత్రాలను రోటరీ క్లబ్ అధ్యక్షులు డి. నాగభూషణ, తెలిపారు.క్లబ్బు సభ్యులతో కలిసి పట్టణంలోని సాంస్కృతిక మండలి లో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ కంటి శిబిరాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణ గ్రామీణ ప్రజలలో స్థిరస్థాయిగా మంచి గుర్తింపు పొందింది అని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్ తో పాటు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ శిబిరానికి దాతలుగా గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్నవారు పరీక్షలు చేయించుకుని రావలెనని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి పట్టణాలలో పల్లెలలో శిబిర విజయవంతముకు కృషి చేయాలని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డు రెండు జిరాక్స్ కాపీలు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు , మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.హరినాథ్, వి.శివయ్య ఎం. చంద్రశేఖర్ పెద్దారెడ్డి వై సుదర్శన గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబరు 5:** జాతీయ ఉపకార వేతన అర్హత పరీక్షకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని పుస్తక రూపంలో రూపొందించిన జనవిజ్ఞానవేదిక, ఐక్య ఉపాధ్యాయ సంఘం (UTF) అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో.. జిల్లా విద్యాశాఖాధికారి బి.కిష్టప్ప, ఎస్ఎస్ఎ, ఎపిసి డా.పి.దేవరాజ్ లతో కలిసి ఎన్ఎంఎంయస్ పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షల్లో విజయం సాధిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున 4 సంవత్సరాలపాటు విద్యార్థులకు స్కాలర్షిప్ గా ఇస్తుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి మంచి పుస్తకాన్ని జెవివి, యుటిఫ్ లు విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే విద్యార్థులు ఉపయోగించు-కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టి పి జయచంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఆదిశేషు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.నరసారెడ్డి, ప్రధాన కార్యదర్శి లోకేష్, జెవివి జిల్లా కార్యదర్శి లక్ష్మి నారాయణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోమన్ రెజ్లింగ్ బాలురు ఓవరాల్ ఛాంపియన్ గుంటూరు

### రెండు, మూడు స్థానాలలో నెల్లూరు, విశాఖపట్నం జిల్లాలు






**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 5:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జీఎఫ్ఏపీ) అండర్-17 బాలుర గ్రీకో-రోమన్ రెజ్లింగ్ ఈవెంట్‌లో గుంటూరు జిల్లా 25 పాయింట్లు సాధించి, నాలుగు బంగారు పతకాలు మరియు నాలుగు కాంస్య పతకాలను గెలుచుకోవడం ద్వారా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. %ఖూూ% నెల్లూరు జిల్లా 20 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది, విశాఖపట్నం 16 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది.మూడు రోజుల పాటు జరిగే ఎస్‌జీఎఫ్ అండర్-14 మరియు అండర్-17 అంతర్-జిల్లా బాలుర మరియు బాలికల రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను విజయవాడ రూరల్ మండలంలోని ZP హైస్కూల్, ఎస్‌జీఎఫ్ ఏపీ సమగ్ర శిక్ష మరియు ఎస్‌జీఎప్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో నున్నలోని సాయి బాబా ఆలయం సమీపంలోని అశోక ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి రెజ్లర్లు, కోచ్‌లు మరియు జట్టు మేనేజర్‌లతో సహా దాదాపు 750 మంది పాల్గొనేవారు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

రెండవ రోజు బుధవారం, అండర్-17 గ్రీకో-రోమన్ బాలుర విభాగం ముగిసింది. ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ (ఏపీడబ్ల్యూఏ) అధ్యక్షుడు కె. భూషణంతో కలిసి ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఎస్‌కె. మహబూబ్ భాషా, గుంటూరు జిల్లా జట్టుకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు.పది వేర్వేరు వెయిట్ విభాగాలలో అండర్-14 మరియు అండర్-17 బాలుర మరియు బాలికల విభాగాలలో మ్యాచ్‌లు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి. టోర్నమెంట్ గురువారం సాయంత్రం ముగుస్తుందని ఎన్‌టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి టి. శ్రీ లత తెలిపారు.

## విజయవాడ కనకదుర్గమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు



**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 5:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. టిడిపి నాయకులు, సన్నిహితులతో కలిసి ఆయన నేడు ఆలయానికి వెళ్లారు. అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ స్వామివారిని దర్శనం చేసుకుని కార్తీక దీపం వెలిగించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని, స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షించారు. దుర్గా మల్లేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.

# పాణ్యం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**అంకుశం న్యూస్ నంద్యాల నవంబర్ 5:** నంద్యాల జిల్లా ఎస్పీ లిజిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పాణ్యం పోలీస్ స్టేషన్ మరియు స్టేషన్ పరిధిలోని శాంతిరాం మరియు ఆర్జీఎం కళాశాల పరిసర ప్రాంతాలు, బలపనూరు గ్రామం మరియు పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) మరియు నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న పలు వెంచర్లు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాణ్యం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని చట్టపరిధిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని హైవే అథారిటీ వారితో మాట్లాడి రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరికే ప్రవేశాలలో (బ్లాక్ స్పాట్స్ ) వాహనాల వేగాన్ని నియంత్రించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాలకు జరిగేందుకు అవకాశం ఉన్న వివిధ వెంచర్లను సందర్శించి నేరాలను నియంత్రించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా తీసుకునే శరీరం భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు.

## నారా లోకేష్ పర్యటనను విజయవంతంచేయండి.

- తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మతేజ




**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం నవంబర్ 5:** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారి పర్యటనను విజయవంతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఈ రెండు రోజులు గ్రామాల్లో పర్యటించాలని టీడీపీ నాయకులకు దేవినేని ధర్మతేజ గారు దిశా నిర్దేశం చేశారు. నేడు శెట్టూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు టీ ఆర్ తిప్పేస్వామి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, నగేష్ యాదవ్, సర్పంచులు కుమార్, తిమ్మరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు రంగప్ప చౌదరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో దేవినేని ధర్మతేజ గారు సమావేశం నిర్వహించారు..

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ నెల 08న కళ్యాణదుర్గంలో నిర్వహిస్తున్న కనకదాసు జయంతి, విగ్రహావిష్కరణ వేడుకలకు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చేలా చేసి లోకేష్ గారి పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ నాయకుడు ధర్మతేజ తెలిపారు..

## ధర్మవరం పట్టు చీరల ఖ్యాతి గొప్పది

వి. జె. ఆర్. సిల్క్స్....అధినేత వి. జయరామి రెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 5:** ప్రస్తుతం ధర్మవరం పట్టు చీరలకు ప్రసిద్ధి. ఒకవైపు పవర్ లూమ్ చీరలు మరో వైపు మగ్గం నేత పై పట్టు చీరలు అలనాటి పట్టు చీరల ఖ్యాతి ఇప్పటికీ తగ్గలేదు. ధర్మవరం మార్కెట్ యార్డ్ ఎదురుగా అందమైన సిల్క్ షాప్ మనకు కనిపిస్తుంది. అందమైన పట్టు చీరలకు నిలయం వి. జె. ఆర్. సిల్క్స్ ఈ షాపు మహిళలు ఎప్పుడైనా సందర్శించవచ్చును. మహిళలు మెచ్చే వారికి నచ్చే పట్టు చీరలు తమ షాపు లో సరసమైన ధరలకు లభిస్తాయని విజేఆర్ అధినేత, మున్సిపల్ వైస్ వి. జయరామి రెడ్డి పేర్కొన్నారు. సీజన్ బట్టి రకరకాల రంగు రంగుల ఖరీదైనా జరీ పట్టు చీరలు మగ్గం నేత పట్టు చీరలు ఇక్కడ లభిస్తాయి.ఆయన పట్టు చీరల ప్రగతి కోసం కృషి చేస్తున్నారు. ముడి సరుకుల ధరలు అందుబాటులో ఉంటే బాగుంటుంది అని పలువురు చేనేత వ్యాపారులు అంటున్నారు.

# అనంతపురం, చిత్తూరు జట్ల విజయం

- హేమచంద్ర నాయక్, ప్రాణవ్ గోవర్ధన్ సెంచరీలు
- హేమచంద్ర నాయక్ (113), ప్రాణవ్ గోవర్ధన్ (151), మోక్షజ్ఞ తేజ్ (138) పరుగులు
- అనంతపురం తొలి ఇన్నింగ్స్ 268/6 డిక్లేర్డ్, రెండో ఇన్నింగ్స్ 13/3, కర్నూలు తొలి ఇన్నింగ్స్ 189/4 డిక్లేర్డ్
- నెల్లూరు తొలి ఇన్నింగ్స్ 226 ఆలౌట్, నెల్లూరు రెండో ఇన్నింగ్స్ 26/2, చిత్తూరు 325/6 డిక్లేర్డ్





**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి కడప నవంబర్ 05:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అండర్ 14 అంతర్ జిల్లా క్రికెట్ మ్యాచ్ లో రెండో రోజు అనంతపురం బ్యాటర్ హేమచంద్ర నాయక్ (113) సూపర్ సెంచరీతో అలరించాడు 214 బంతుల్లో 15 ఫోర్లతో 113 పరుగులతో జట్టును పటిష్టమైన స్థితిలో నిలిపాడు. మరో బ్యాటర్ మోక్షజ్ఞ తేజ్ 188 బంతుల్లో 1 సిక్సర్, 24 ఫోర్లతో 138 పరుగులు చేసి వెనుతిరిగాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అండర్ 14 అంతర్ జిల్లా మ్యాచ్ కడపలోని కె.ఓ.ఆర్.ఎమ్ కాలేజ్ మైదానంలో రెండో రోజు ఓవర్ నైట్ స్కోర్ 174/3 పరుగులతో ప్రారంభించిన అనంతపురం జట్టు 72 ఓవర్లలో 268/6 పరుగులకు డిక్లేర్డ్ చేశారు. అనంతరం బ్యాటింగ్ వచ్చిన కర్నూలు 72 ఓవర్లలో 189/4 పరుగులకు డిక్లేర్డ్ చేసింది. దీంతో అనంతపురం జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది కర్నూలు బ్యాటర్లు మోక్షజ్ఞ రెడ్డి 90 పరుగులు, రిషి 42 పరుగులు, వగీశా 29 పరుగులు తీశారు. అనంతపురం బౌలర్లు కృతిక్ సాయి, హేమచంద్రనాయక్, ఆహిల్ రాజా, దేవస్కంద ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు. రెండో ఇన్నింగ్స్ లో అనంతపురం 13 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది కర్నూలు బౌలర్ సాయి 3 వికెట్లు తీసుకున్నాడు ఈ మ్యాచ్ కు అంపైర్లుగా ఎస్. వెంకటరావు, జి.కిరణ్ కుమార్ స్కోరర్ గా రామకృష్ణ వ్యవహరించారు

**నెల్లూరు వర్సెస్ చిత్తూరు**

కడప వైయస్ఆర్ ఏసీఏ మైదానంలో రెండవ రోజు ఓవర్ నైట్ స్కోర్ 184/6 పరుగులతో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన నెల్లూరు 226 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రణవ్ గోవర్ధన్ 206 బంతుల్లో 2 సిక్సర్లు, 18 ఫోర్లతో 151 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మనిదీప్ 90 పరుగులు, మహమ్మద్ ఐజీర్ 33 పరుగులు తీశారు. నెల్లూరు బౌలర్లు శ్రీచరణ్, ముకేష్, తేజోధర్ రెడ్డి, మౌనీష్, రామ్జి ఒక్కొక వికెట్ తీసుకున్నారు. నెల్లూరు రెండో ఇన్నింగ్స్ లో 26 పరుగులు చేసి రెండు వికెట్లు కోల్పోయింది చిత్తూరు బౌలర్లు తరుణ్, హాఫీజ్ ఒకొక్క వికెట్ తీసుకున్నారు. చిత్తూరు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విజయం సాధించింది ఈ మ్యాచ్ కు అంపైర్లుగా రవికుమార్, రాజశేఖర్ స్కోరర్ గా రాఘవేంద్ర వ్యవహరించారు

# పీఏబీఆర్ డ్యామ్ కుడి కాలవ గేట్ మరమ్మత్తులకు రూ.29 లక్షల నిధుల మంజూరు

- రైతుల కష్టమే మా కర్తవ్యం
- పీఏబీఆర్ గేట్ల మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేస్తాం
- మంత్రి సత్యకుమార్ యాదవ్

**అంకుశం న్యూస్ ధర్మవరం, నవంబర్ 05:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా, అనంతపురం జిల్లాలోని పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్ (PABR) డ్యామ్ కుడి వైపు హెడ్ స్లూయిస్ గేట్ల అత్యవసర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ. 29 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ ఆమోదం రాష్ట్ర ప్రభుత్వ జలవనరుల శాఖ తరపున G.O.Rt.No.595, తేదీ 05.11.2025 ప్రకారం జారీ చేయబడింది. ఈ పరిపాలనా అనుమతితప్రభుత్వం నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడుతూ, సాగునీటిని సమయానికి రైతులకు అందించే దిశగా చర్యలు ప్రారంభించింది. పీఏబీఆర్ డ్యామ్ అనేది ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు మండలాల రైతులకు జీవనాధారం. అయితే గేట్ల లోపాల కారణంగా గత కొన్నేళ్లుగా సాగు నీటి విడుదల ఆలస్యమవుతోంది. ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, వరుసగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అధికారులను పునరావృతంగా ఆదేశిస్తూ, అవసరమైన సాంకేతిక వివరాలను సేకరించి, నిధుల మంజూరుకు వ్యక్తిగతంగా కృషి చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌కు తక్షణ నిధుల విడుదలకు ఆదేశాలు జారీ అయ్యాయి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు



పనులు ప్రారంభమవుతున్నాయి. పనులు పూర్తయిన వెంటనే కుడి కాలవ ద్వారా సాగునీటి విడుదల జరగనుంది. ఈ చర్యలతో వేలాది ఎకరాల పంటలకు నీటి సరఫరా సాధ్యమవుతుందనే ఆశాభావం రైతుల్లో నెలకొంది.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ .. “పీఏబీఆర్ డ్యామ్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల వ్యవసాయానికి ప్రాణాధారం. గేట్ల సమస్యల వల్ల సాగు నీరు ఆలస్యం కావడం రైతులకు ఇబ్బందికరమైంది. ఈ పరిస్థితి కొనసాగకుండా అత్యవసరంగా చర్యలు తీసుకుని రూ. 29 లక్షల నిధులు మంజూరు చేయించాం. పనులు త్వరగా పూర్తి చేసి నీటిని రైతుల పొలాలకు చేరేలా చర్యలు తీసుకుంటాం. రైతుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం,” అని తెలిపారు.

# శ్రవణం’ను పరిశీలించిన టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్

**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 5:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర శ్రవణం సంస్థను టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం పరిశీలించారు. ముందుగా శ్రవణంకు ఈవో చేరుకోగానే టిటిడి డిఈవో వెంకట సునీల్, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, శ్రవణం సిబ్బంది స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, వినికిడి లోపంగల పిల్లలకు ఆధునిక పద్ధతుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముందుగా పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. సమయానికి పాలు, బిస్కెట్లు, టిఫిన్, అన్నం అందుతుందా, తాగునీరు, శిక్షణ ఎలా ఉంది, శిక్షణలో పురోగతి ఉందా, శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయని పిల్లల తల్లులను అడిగి తెలుసుకున్నారు. గంగాధర నెల్లూరు, పుంగనూరు, గుంటూరు, విశాఖ, అనంతపురం, చిత్తూరు తదితర ప్రాంతాల పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. శ్రవణంలో చేరాక పిల్లల మాటల ఉచ్చరణ, మాటలను అర్థం చేసుకునే సామర్థ్యంలో పురోగతి ఉందా అని తెలుసుకున్నారు. తరగతి గదులలో ఆధునిక వసతులు ఉండేలా చర్యలు




చేపట్టాలని ఆదేశించారు. డే స్కాలర్ పిల్లలకు మధ్యాహ్న భోజనం సదుపాయం, శిక్షణ పూర్తి అయ్యాక ఆధునిక వినికిడి పరికరాలు అందించే అంశం, మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్ధతులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్, పాఠ్యాంశాలు తదితర అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక తయారు చేయాలని డిఈవో టి. వెంకట సునీల్ ను ఆదేశించారు.

తరగతి గదులు బాగా పాత పడ్డాయని, లైటింగ్, బోధనా పరికరాలు ఉంచేందుకు అవసరమైన ఇంజనీరింగ్ పనులు చేపట్టాలన్నారు.

ఏడాది, ఏడాదిన్నర, రెండేళ్లు, మూడేళ్ల పిల్లలకు బోధిస్తున్న పద్దతులను దగ్గరుండి పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆడియో, వీడియో, ఆట, పాటల ద్వారా పిల్లలు సులువుగా గ్రహించగలుతారని, సరళమైన పద్ధతుల ద్వారా పిల్లలకు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జీ. భానుప్రకాష్ రెడ్డి, ఈఈ జగన్మోహన్ రెడ్డి, డిఈ శ్రీమతి సరస్వతి, శ్రవణం ప్రాజెక్ట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోలు చేస్తాం

- సివిల్ సప్లై ఎండి ఢిల్లీ రావు రైతు నేతలకు హామీ

**అంకుశం ప్రతినిధి విజయవాడ: నవంబర్ 5:** తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, పంట నష్టపరిహారం కూడా చెల్లిస్తామని ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ ఎండి ఢిల్లీ రావు రైతు సంఘాల నేతలకు హామీ ఇచ్చారు. బుధవారం బందర్ రోడ్ లోని కానూరు పరిధిలో ఉన్న ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ ఎండి ఢిల్లీ రావుని, మాజీ మంత్రి, ఏపీ ఎస్ కెయం కన్వీనర్ వడ్డే శోభనాటేశ్వరరావు, ఏపీ రైతు సంఘాల రాష్ట్ర నేతలు కెవివి ప్రసాద్, వై కేశవరావు, పి జమలయ్య, ఎం హరిబాబు, యం. యలమందరావు, యు.వీరబాబు, యం.ప్రసాద్ బాబు, కె.శ్రీనివాస రావు కలిసి డిమాండ్ లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఎండి పలు డిమాండ్లపై హామీ ఇచ్చారు. రైతులకు ఏ కష్టం రాకుండా చూస్తామని, సమస్యలు నెరవేరుస్తామని తెలిపారు. ధ్యానం తేమ శాతం 17% శాతం అధికంగా ఉన్నా కూడా కొనుగోలు చేస్తామన్నారు. భారీ తుఫానుకు పంట నష్ట పరిహారం ప్రభుత్వం



అందిస్తుందన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను రైతులకు నేరుగా తమ బ్యాంక్ ఖాతాల ద్వారా అందజేస్తామన్నారు. రైతులకు గోని సంచులు, రవాణా చార్జీలు కూడా మద్దతు ధరకు అదనంగా అందజేయాలని కోరగా అందుకు హామీ ఇచ్చారు. మిల్లర్ల యజమాన్యం నుంచి వచ్చే వేధింపులు కూడా ఆపాలని కోరగా, అలాంటి సంఘటనలు జరిగితే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతు సేవ కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు జరిగిన ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. పంట నష్ట పరిహారం అంచనాలో కానీ, మిగిలిన ధాన్యం కొనుగోలులో కానీ, తేమశాతం అంచనాలో కానీ ఎటువంటి సమస్యలు రైతులు ఎదురైనా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చుని రైతు సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఏటువంటి గందరగోళ పడకుండా రైతులు నేరుగా రైతు సేవా కేంద్రాల్లో తమ ధాన్యాన్ని అందజేయొవచ్చుని, తేమ శాతాన్ని అంచనా వేయించుకోవచ్చు అని, పంట నష్టపరిహారం నమోదు చేసుకోవచ్చుని, పంట ఈ క్రాప్ నమోదు ప్రకారం పంట పండిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతు సంఘాల ప్రతినిధులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. రైతులు ఎదుర్కొనే ఇతర సమస్యలు ఏమైనాప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమంలో వాలంటీర్ టీచర్స్ కు ఒకరోజు శిక్షణా కార్యక్రమం.

- ఎంపీడీవో సాయి మనోహర్.



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 5:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో భాగంగా వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ అక్షర కేంద్రాల నిర్వహణ, వయోజనులకు బోధించే విధానం గురించి వాలంటీర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా.ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బందితో పాటు వాలంటీర్ లు తమ పరిధిలోని అభ్యాసకులకు 2026 సం: మార్చి నాటికి ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత గురించి బోధించి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషిచేయాలని తెలిపారు. తదుపరి ఏపీవో సుధాకర్ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది వాలంటీర్ ల సహకారంతో ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ, ఏ పీ ఓ సుధాకర్,టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, అక్షర ఆంధ్ర వాలంటీర్ లు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో తనిఖీ



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 5:** ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి గారు తహసీల్దార్, సి.ఎస్.డి.టి. మరియు గ్రామ రెవెన్యూ అధికారులు (VROs)తో కలిసి ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) సమర్థవంతమైన అమలును నిర్ధారించుటకు ధర్మవరం విభాగ పరిధిలోని ఎంఎల్ఎస్ పాయింట్ మరియు వివిధ ప్రాంతాలలో ఉన్న ఫెయిర్ ప్రైస్ (FP) షాపులను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా RDO గారు స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ రికార్డులు, తూకం యంత్రాలు, మరియు అత్యవసర సరుకుల నాణ్యతను సమీక్షించారు. అదేవిధంగా లబ్ధిదారుల ఆధార్ ధృవీకరణ రికార్డులు మరియు సంతక అంగీకార పత్రాలు కూడా పరిశీలించి, పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించారు.

గారు డీలర్లు నిర్ణయించిన సమయాలలో దుకాణాలు నిర్వహించాలని, ఖచ్చితమైన రికార్డులు నిర్వహించాలని, మరియు స్టాక్, ధర వివరాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అదనంగా, సేవల నాణ్యతను మెరుగుపరచడం, అక్రమాలు నివారించడం, మరియు లబ్ధిదారులకు సమయానుసారంగా సరుకులు అందేలా చూడడం గురించి తగిన సూచనలు అందజేశారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం బాధ్యతా పద్ధతిని బలోపేతం చేయడం, అలాగే అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సరుకులు న్యాయంగా, పారదర్శకంగా, మరియు సమయానికి చేరేటట్లు చేయడం అని తెలిపారు.

## మరికాసేపట్లో బీహార్ పోలింగ్

**పాట్నా :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు పోలింగ్‌పైనే కేంద్రీకృతమైంది. ముఖ్యంగా హోరాహోరీ పోరు నెలకొన్న కీలక నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16 మంది మంత్రులు ఈ దశలో తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు పోటీ పడుతున్నారు. వీరిలో 11 మంది బీజేపీ కోటాకు చెందినవారు కాగా, ఐదుగురు జేడీ(యూ) మంత్రులు ఉన్నారు. ఈ ఎన్నికలు నితీశ్ ప్రభుత్వ పాలన, విశ్వసనీయతకు ఒకరకంగా అగ్నిపరీక్షగా మారాయి. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు, జనశక్తి జనతాదళ్ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తమ స్థానాల్లో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు.

**అభ్యర్థులు, ఆసక్తికర పోరు**

ఈ ఎన్నికల్లో పలు నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఆర్జేడీ అభ్యర్థి అరుణ్ కుమార్ షాతో పాటు, జన్ సురాజ్, జన్ తంత్రిక్ జనతాదళ్ అభ్యర్థులు కూడా బరిలో ఉండటంతో చతుర్ముఖ పోరు నెలకొంది. వైశాలి జిల్లాలోని రాఘోపూర్, తేజస్వి యాదవ్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. ఇక్కడ ఆయన ఎన్డీయే అభ్యర్థి సతీశ్ యాదవ్‌ను ఢీకొంటున్నారు.పాట్నా రూరల్ పరిధిలోని మొకామా స్థానం, దులార్‌చంద్ యాదవ్ హత్య కేసు నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ జేడీ(యూ) నుంచి అనంత్ సింగ్, ఆర్జేడీ నుంచి వీణా దేవి పోటీ పడుతున్నారు. ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాలకు చెందిన వారు కావడంతో పోరు రసవత్తరంగా మారింది. ఈ ఎన్నికల్లో కళారంగానికి చెందిన ప్రముఖులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రముఖ జానపద గాయని మైథిలి ఠాకూర్‌ను బీజేపీ దర్భంగా జిల్లాలోని అలీనగర్ నుంచి బరిలోకి దించింది. ఆమె ఆర్జేడీ అభ్యర్థి వినోద్ మిశ్రాతో తలపడుతున్నారు. మిథిలాంచల్ ప్రాంతంలో మైథిలికి ఉన్న ప్రజాదరణ ఆమెకు ఎంతవరకు కలిసొస్తుందో చూడాలి. భోజ్‌పురి సూపర్ స్టార్ కేసరి లాల్ యాదవ్ సారన్ జిల్లాలోని ఛాప్రా నుంచి ఆర్జేడీ తరఫున పోటీ చేస్తున్నారు. ఇక, లఖిసరాయ్‌లో ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కాంగ్రెస్ అభ్యర్థితో తలపడుతూ వరుసగా మూడో విజయంపై కన్నేశారు. బేగుసరాయ్‌లో బీజేపీ అభ్యర్థి కుందన్ కుమార్‌కు, కాంగ్రెస్‌కు చెందిన అమితా భూషణ్‌కు మధ్య పోటీ నెలకొంది. ఇక్కడ కుల సమీకరణాలు కీలకం కానున్నాయి. పాట్నాలోని పట్టణ నియోజకవర్గమైన బకీపూర్‌లో బీజేపీ నేత నితిన్ నబిన్ మరోసారి పోటీ చేస్తున్నారు.

## ఓట్ల చోరీతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే కుటిల యత్నం

బీహార్‌లో ఓట్ల చోరీకి పాల్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీయే కూటమి కుటిలయత్నం చేస్తున్నదని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్‌లో మహిళలు సహా 65 లక్షల మంది ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని విమర్శించారు. బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు పూర్తిగా ఓట్ల చోరీలో మునిగిపోయిందని ప్రియాంక ఆరోపించారు. బీహార్‌లో రెండో విడత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వెస్ట్ చంపారన్ జిల్లాలో ఆమె ఇవాళ ప్రచారం నిర్వహించారు. వాల్మీకి నగర్, చన్‌పాటియాల్లో ఏర్పాటు చేసిన బహిరంగసభల్లో ప్రసంగించారు. దేశంలో ప్రస్తుత ఎన్డీయే పాలన బ్రిటిష్ పాలనను తలపిస్తోందని ప్రియాంకాగాంధీ విమర్శించారు. ఎన్డీయే తీరు చూస్తుంటే భవిష్యత్తులో దేశంలో అసలు ఎన్నికలు జరుగుతాయో, జరుగవోనని అనుమానంగా ఉందని ఆమె చెప్పారు.

## ట్రంప్‌కు కోలేకోలేని దెబ్బ పార్టీకి దక్కని ప్రాధాన్యం

**న్యూయార్క్ :** అమెరికాలో జరిగిన 2025 స్థానిక ఎన్నికల్లో డెమోక్రట్ పార్టీకి ఘన విజయం లభించింది. వర్జీనియా, న్యూ జెర్సీ గవర్నర్ ఎన్నికలు, న్యూయార్క్ సిటీ మేయర్ రేసు సహా ముఖ్యమైన పోటీలలో డెమోక్రట్లు మొత్తం స్వీప్ చేశారు. ఇది రెండోసారి